జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
ఆదివారం 19 అక్టోబర్ 2025 పేజీలు : 10



# సిపిఆర్ శిక్షణ ను సద్వినియోగం చేసుకుని ప్రాణాలను కాపాడాలి



పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలతో ప్రత్యక్షంగా పనిచేస్తారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడానికి ప్రాథమిక సిపిఆర్ పద్ధతులు తెలుసుకోవడం ఎంతో అవసరం అని శిక్షణను సద్వినియం చేసుకొని మరింత సమర్ధవంతంగా గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారు పోలీసులకు సూచించారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో లైఫ్ సేవర్ అసోసియేషన్ ఢిల్లీ వైద్య నిపుణులు డాక్టర్ రాకేష్ గారు సిపిఆర్ చేయు విధానంపై ప్రాక్టికల్ గా జిల్లా పోలీసులకు అవగాహన కల్పించి వివరించారు.

# నిరభ్యంతరంగా అభిప్రాయాలు తెలుపండి



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం పార్టీ నాయకుల, కార్యకర్తల అభిప్రాయాల సేకరణ

ప్రజాస్వామ్య బద్ధంగా ఎవరి ఉద్దేశాలు వాళ్ళు చెప్పొచ్చు

ముఖ్యమంత్రి ఉద్దేశాన్ని సైతం తీసుకున్నాం : ఏఐసిసి పరిశీలకుడు ఎం.నారాయణ స్వామి

# బంద్ ప్రశాంతం

నిలిచిపోయిన ఆర్టీసీ సేవలు.. ఇబ్బందులు పడ్డ ప్రయాణీకులు

డిపోలవద్ద బస్సులను అడ్డుకున్న నేతలు.. జిల్లా కేంద్రంలో ధర్నా చేపట్టిన మంత్రి జూపల్లి







## బీసీ జేఏసి నేటి బంద్ రిజర్వేషన్ల సాధనకు పునాది

### టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్

**జగిత్యాల :** బీసీ జేఏసీ నేటి బంద్ రిజర్వేషన్ల సాధన కు పునాది అని టీ బీసీ జే ఏ సి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. బంద్ సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలో బీసీ సంఘాల నాయకులు స్థానిక సంస్థ ల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోరుతూ వివిధ ఆందోళన ప్రదర్శనలు నిర్వహించారు. పట్టణ ములో బైక్ ర్యాలీ, ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీ బీసీ జెఏ సి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూఅన్ని రంగాల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల సాధనకు అన్నివర్గాలు చేసిన నేటి బంద్ సెగ ఢిల్లీని తాకిందన్నారు. .తెలంగాణ ఉద్యమ తరహా లో బీసీ ఉద్యమం చేయాలన్నా రు. బీసీ జేఏ సీ నాయకులు,అన్ని రాజకీయ పార్టీ ల వారు, ఎం. ఆర్. పి. ఎస్, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, తదితర సంఘాల వారు పాల్గొని బంద్ ను విజయవంతం చేసినందుకు ఉద్యమ అభినందనలు తెలిపారు. కార్యక్రమాల్లో బీసి జేఏసి నాయకులు మానాల కిషన్, బ్రహ్మండబేరి నరేష్, ఆడువాల లక్ష్మణ్, చెదలు సత్యనారాయణ, చింత గంగాదర్,జీకూరి శ్రీహరి,నరేష్, బండారి విజయ్, సింగం భాస్కర్, పుప్పాల నర్సింగ రావు,పెండెం చిన్న గంగాదర్, గంగము జలజ, కస్తూరి శ్రీమంజరి, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల డీపిఆర్ఓగా జడ్పి డిప్యూటీ సిఈవో బాధ్యతలు స్వీకరించిన నరేష్

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా డిపిఆర్ఓ గా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నరేష్ నియమితులయ్యారు.జగిత్యాలజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో గల జిల్లా సమాచార, పౌరసంబంధాల కార్యాలయంలో శనివారం పల్లికొండ నరేష్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది శివాని, కవిత, కొండయ్య, పర్శరాం గౌడ్ తదితరులు అభినందించారు.డిపిఆర్ఓ గా నరేష్ బాధ్యతలు స్వీకరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇమ్రాన్,కార్యదర్శి రవీందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధ్యావర సంజీవరాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు జైపాల్,రేణికుంట శ్రీనివాస్,ఆముద లింగారెడ్డి,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, సభ్యులు కొంకటి మహేంద్రనాథ్,ఆనంతుల కాంతారవు, చింత రోజా, బోరగాల్ల లావణ్య,వీర్ల కిషన్ రావు, జవ్వాజి శంకర్,రాగం రమేష్, నక్క సతీష్,రాజలింగం, దూడ చిరంజీవి, తదితరులు అభినందనలు తెలిపారు.

## కొమురెల్లి మండల కేంద్రంలో పిహెచ్‌సిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సిద్దిపేట :** జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు గరీమ అగ్రవాల్ శనివారం అకస్మాత్తుగా కొమురవెల్లి మండల కేంద్రంలోని పిహెచ్‌సిని తనిఖీ చేసి హాజరు, ఓపి రిజిస్టర్లు, మందుల ధృవీకరన రిజిస్టర్లను పరిశీలించారు మరియు రోగులతో సంభాషిం చి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి ఆస్పత్రిలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు మరియు మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.

## ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చిన కాంగ్రెస్

**హైదరాబాద్ :** బిసి లకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేసేందుకు వెనుకబడిన వర్గాలు సిద్ధంగా ఉన్నాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. శనివారం బిసి బంద్ లో భాగంగా ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నిర్వహించిన ధర్నా లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రతిపక్షంగా తాము బంద్ లో పాల్గొంటున్నామని, ఇచ్చిన హామీ అమలు చేయాల్సిన కాంగ్రెస్ పార్టీ, చట్టబద్దత కల్పించాల్సిన బి జె పి పార్టీ ల నాయకులు సిగ్గు లేకుండా రోడ్ల పైకి వచ్చారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ లో బిల్లుకు తాము సంపూర్ణ మద్దతు తెలిపామని, దానిని గవర్నర్ కు పంపారని, గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగా నే ఆర్డినెన్స్, ఆ తర్వాత ఊా లను తీసుకొచ్చిందని విమర్శించారు. బిసి లను మోసం చేయడానికి అనేక డ్రామాలు ఆడుతున్నారని, మా ఆత్మ గౌరవం కోసం మేము పోరాడుతున్నామని స్పష్టం చేశారు. తమ ఉద్యమం రానున్న రోజుల్లో మరింత ఉధృతం అవుతుందని స్పష్టం చేశారు. 22 నెలల కాంగ్రెస్ పాలన పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ జంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాలో మీ అగ్రనాయకత్వం ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ లో బిల్లు పెట్టి 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్దత లభిస్తుందని తెలియదా? అని ప్రశ్నించారు.

## సికింద్రాబాద్ బంద్‌లో పాల్గోన్న మంత్రి కొండా సురేఖచ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**సికింద్రాబాద్ :** తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన బిసి బంద్ పిలుపులో భాగంగా సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టాప్ వద్ద మంత్రి కొండా సురేఖ, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ బంద్ లో పాల్గొన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ లో తీర్మానం చేసి అసెంబ్లీలో ఆమోదించిందని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు పై గవర్నర్ సంతకం చేయకపోవడం మూలంగానే బీసీల రిజర్వేషన్ అంశం మరుగున పడిందని అన్నారు. గవర్నర్ నిర్ణయం తీసుకుని ఉంటే ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు 42% బీసీ రిజర్వేషన్లతో జరిగేవని అన్నారు. భాజపా కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ బీసీల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అడ్డుపడి ఆమోదం పొందకుండా చేసింది భాజపా అని దుయ్యబట్టారు. కోర్టులలో కేసులు వేసి బీసీ లకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో దుకాణాలను కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బంద్ చేయించారు. బీసీ బంద్ నేపథ్యంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ట్రాఫిక్ పోలీసుల అవగాహనా కార్యక్రమం

**సికింద్రాబాద్ :** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం ను పురస్కరించుకోని ప్రత్యేక అవగహన కార్యక్రమం ను ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు.ట్రాఫిక్ నియమ నిబందనలు,వాటిని పాటించకపోతే విదించె చాలన్ల తో పాటు,ట్రాఫిక్ విభాగంలో ఉపయోగించే పరికరాల పై ప్రత్యేక అవగహన కార్యక్రమంను సికింద్రాబాద్ బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్ స్యూట్ లో నిర్వహించారు..వందలాది మందిగా విద్యార్థిని విద్యార్థులు ఈ అవగహన కార్యక్రమంలో పాల్గొనగా..ట్రాఫిక్ సిబ్బంది వారు వినియోగించే వాహనలు,ట్రాఫిక్ లెజర్ కెమెరాలు ,బాడి కెమెరాలతో పాటు చాలన్ జనరేట్ అయ్యే విధానం నుతెలియజేప్పారు.

## వాసన్ ఆసుపత్రిలో ప్రత్యేక డ్రైవ్

**సికింద్రాబాద్ :** దీపావళి పండుగ అంటేనే టపాసుల మోత..అందులోనూ చిన్నారులు, పిల్లలు దీపావళి వేళ వివిద రకాల టపాసులు పేలుస్తూ సందడిగా జరుపుకుంటారు. అదే సమయంలో జాగ్రత్తలు పాటించక కళ్లలో నిప్పురవ్వలు పడి చిన్నారులు, గాయాలపాలవుతుంటారు. దీపావళి పండుగ నేపథ్యంలో టపాసులు పేల్చే క్రమంలో 15 ఏళ్ల లోపు చిన్నారులకు కళ్లలో నిప్పురవ్వలు పడి గాయాలైతే ఉచితంగా కంటి చికిత్స అందించేందుకు ముందుకొచ్చి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ వాసన్ కంటి ఆస్పత్రి వైద్యులు ఆశిష్ తెలిపారు. ఈనెల 15 నుండి 24 వరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చిన్నారులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు.

## బంద్ ప్రశాంతం.

### కాంగ్రెస్, సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, రాస్తారోకో.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సిపిఎం పార్టీ బీసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా అడ్డుకుంటున్న బీజేపీ వైఖరికి నిరసనగా బిసి సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్కు మద్దతుగా మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ప్రశాంతంగా బంద్ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో పాత బ్యాంక్ ముందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీరయ్య యాదవ్ సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, రైతుబంధు మాజీ అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, మండల నాయకులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నా బిజెపి మొండి వైఖరిని ఖండించారు అదేవిధంగా ఒకవైపు రిజర్వేషన్లకు అడ్డుపడుతూ మరోవైపు బీసీ సంఘాలు ఇచ్చిన బందుకు మద్దతు ప్రకటించడం ద్వంద వైఖరిని ఖండించాలన్నారు. బిజెపికి నిజంగా బీసీల పట్ల ప్రేమ ఉంటే లోకసభలో బీసీలకు 42% చట్టం తీసుకొచ్చి 9వ షెడ్యూల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, కాంగ్రెస్ నాయకులు బసవరాజ్ గౌడ్, విష్ణు,గోపి,రాజశేఖర్, మహేష్, బాల పేరు, సిపిఎం వెంకటేశ్వర్లు గౌడ్, వెంకన్న, నవీన్, మిద్దె శీను తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం కోసం అన్ని పక్షాలు కలిసి రావాలి

### ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్

**నిజామాబాద్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాలని ఈ రోజు చేపట్టిన రాష్ట్ర బంద్ కు అన్ని పక్షాలు సంఘీభావం తెలపాలని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ కోరారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్రం తీరుకు నిరసనగా.... నిజామాబాద్ లో బీసీ నాయకులతో కలిసి బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. జనాభాలో ఎవరి సంఖ్య ఎంత ఉంటుందో...వారికి ఆ మేరకు రిజర్వేషన్లు ఉండాలన్న రాహుల్ గాంధీ ఆశయాన్ని ఇక్కడ అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అయితే రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ నేతలు పైకి సహకరించినట్లు ఇక్కడ చెబుతున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మాత్రం సహకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి పంపిస్తే.. చట్టబద్ధత కల్పించకుండా కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అడ్డుపడుతోంది. నిజంగా బీసీలపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే....రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు చొరవతీసుకుని....రాష్ట్రపతిని అఖిలపక్షంతో కలవడానికి ముందుకు రావాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చట్ట పరంగా, న్యాయ పరంగా పోరాటం చేస్తున్నామని చెప్పారు.

# రిజర్వేషన్ ఇచ్చే వాళ్ళు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేయడం విడ్డురం

: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

– బంద్ సందర్భంగా మహబూబ్ నగర్ డిపో ముందు నిరసన

**మహబూబ్ నగర్ అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రిజర్వేషన్ ఇచ్చే వాళ్ళు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేయడం విడ్డురంగా వుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 42 శాతం అమలులో భాగంగా రాష్ట్రంలో తలపెట్టిన బంధును పురస్కరించుకొని ఆయన శని వారం మహబూబ్ నగర్ బస్ డిపో ముందు నిరసన తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలు చేయాలని రాహుల్ గాంధీ వద్దకు వెళ్లి తెలంగాణా ప్రజలు అడుగుతున్నారన్నారు. ఉద్యమాలు ఎక్కువ అయ్యాయనే విషయం చెప్పి పార్లమెంట్లో కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి తెచ్చే విధంగా చూడాలన్నారు. పార్లమెంట్ లో బిల్లు పెట్టి బీసీ రిజర్వేషన్ ఇవ్వగలిగే బీజేపీ కూడా ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మేధావులు ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజల దృష్టి మరల్చేందుకు రెండు పార్టీలు ప్రయత్నమూ చేస్తున్నాయన్నారు. రెండు పార్టీలకు చిత్తశుద్ధి ఉంటె ఢిల్లీలో ధర్నాలు చేసి రాష్ట్రపతి వద్ద



ఉన్న బిల్లుకు ఆమోదం పొందేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పట్టణ అధ్యక్షులు శివరాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి,రాము, నవకాంత్, నరేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి జేఏసీ బంధుకు కాంగ్రెస్ మద్దతు

బంధులో పాల్గొన్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

బీసీ రిజర్వేషన్ పై ఎందుకింత కక్షపూరితం కేంద్ర ప్రభుత్వం చేస్తుంది

బీసీలు ఎదగకూడదా

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 18:** తెలంగాణ రాష్ట్రం అంతట బిసి రిజర్వేషన్ కొరకు జేఏసీ చేపట్టిన బందుకు కాంగ్రెస్ పార్టీ తరపున అలంపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఎర్రవల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిసి రిజర్వేషన్ కొరకు బిసి సంఘాల జేఏసీ చేపట్టిన తెలంగాణ బంద్ కి మద్దతు తెలిపారు. సంపత్ కుమార్ మాట్లాడుతూ..బీసీలకు రిజర్వేషన్ ఇవ్వకుండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుంది ఎందుకింత బీసీలపై కక్ష మొండి వైఖరి బి సి రిజర్వేషన్ ఇవ్వండి అని అడుక్కోవడం కాదు అది భారత రాజ్యాంగంలో రాసినటువంటి నిబద్ధతను కచ్చితంగా ఇవ్వాల్సిందే ఆ అని సంపత్ కుమార్ మాట్లాడడం జరిగింది. గద్వాల జిల్లా ఓబీసీ



చైర్మెన్ నల్లారెడ్డి అధ్యక్షతన ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ముక్య నాయకులు అంతా కలిసి ఎర్రవల్లిలో బంధు నీ విజయవతం చేశారు. వ్యాపారస్థులు,అంతా సహకరించి బీసీలకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బంద్ కు మద్దతు తెలిపిన బాసు హనుమంతు నాయుడు

-రాష్ట్రంలో బీసి జనాభా ఎంతోఉందొ అంత రిజర్వేషన్ వాట ఇవ్వాల్సిందే

**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 18:**తెలంగాణ రాష్ట్ర బంద్ కు ర్యాలీ గా వెల్లి మద్దతు తెలిపిన గద్వాల నియోజక వర్గం గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత ఉందో ఆ జనాభా ప్రకారంబిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ప్రధాన కూడిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా వెల్లి అనంతరం బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీసీల యొక్క జనాభా ఎంత ఉందో అంత బీసీ రిజర్వేషన్ తగ్గట్టుగా కచ్చితంగా ఇవ్వాల్సిందే అని



మాట్లాడం జరిగింది.

## అగస్త్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి




**మహబూబ్ నగర్ అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం బండమీదిపల్లి లోని రాజ బహదూర్ రెడ్డి కన్వెన్షన్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి వేపురు రాజేందర్ రెడ్డి మనవడు అగస్త్య 3వ జన్మదిన వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి పాల్గొని అగస్త్య ను ఆశీర్వదించారు.

## బీసీ రిజర్వేషన్లపై అసలు దోషి బీజేపీయే అని ఆల్ పార్టీ లు ప్రజా సంఘాలు.



**కొల్లాపూర్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి.** మునిసిపల్ పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా దగ్గర.అఖిల పక్షం, సామాజిక ప్రజా సంఘాలు నిర్వహించిన బంద్ లో ప్రజా సంఘాలు ఆల్ పార్టీలు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కులగణను చేపట్టి బీసీలు 56% గా ఉన్నారని తేల్చిందని అన్నారు. 56% గా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించడం సముచితమైనదని భావించి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని అన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్నదని పార్టీలు ప్రజా సంఘాలు విమర్శించారు.రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి న్యాయస్థానాలపై మోపడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు .నేడు తలపెట్టిన బందులో పాల్గొనే నైతిక అర్హత బీజేపీకి లేదన్నారు.బీసీ రిజర్వేషన్లను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్న బిజెపి, ఏ ఉద్దేశంతో బంద్ లో పాల్గొంటుందో తెలంగాణ సమాజానికి చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలు వేసిన ఓట్లతో గద్దెనెక్కిన ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ లపై నేడు తలపెట్టిన బంద్ పూర్తిగా బిజెపి కపట వైఖరికి,ధమన నీతికి,ద్వంద విధానాలకు వ్యతిరేకంగానే అనే విషయాన్ని తెలంగాణ సమాజం గుర్తించుకోవాలని అన్నారు.కాబట్టి తక్షణమే బీజేపీ రాజ్యాంగ సవరణ చేసి,9వ షెడ్యూల్ లో చేర్చాలని, 42% నికి చట్ట బద్దత కల్పించాలని ప్రజా సంఘాలు పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 42 శాతం రిజర్వేషన్ లు బీసీ ప్రజల హక్కు

-కాంగ్రెస్,బీజేపీలు బీసీ రిజర్వేషన్ ద్రోహులు

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు

**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 18:** బిఎస్పీ పార్టీ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు మాట్లాడుతూ.. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకు డు దివంగత కాన్సీరామ్ విపి సింగ్ ప్రభుత్వంపై పోరాటం చేసి 27 శాతం సాధించిన రిజర్వేషన్లు నేటికి దేశంలో కొనసాగుతున్నాయని అన్నారు.ఆ రిజర్వేషన్ లు కూడా విద్య, ఉద్యోగాలకు పరిమితం అయ్యాయని అన్నారు. బీసీ లకు చట్ట సభల్లో రిజర్వేషన్ లు నేటికి లేకపోవడం దుర్మార్గమని అన్నారు.రిజర్వేషన్ లకై వేసిన కాకా కమిషన్ నివేదికను పార్లమెంట్ సాక్షిగా చించేసిన చరిత్ర కాంగ్రెస్ దేనని విమర్శలు చేశారు.అదేవిధంగా మండల్ కమిషన్ కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర చెపట్టిన బీజేపీ బీసీ ఉద్యమంను అణచివేసిందన్నారు. నేడు కాంగ్రెస్,బీజేపీలు బీసీ లకు రిజర్వేషన్ లు కావాలని రోడ్లపై ధర్నాలు చేయడం సిగ్గు చెటని అన్నారు.వీపి సింగ్ ప్రభుత్వం పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ ల కొరకు తీర్మానం పెడితే కాంగ్రెస్, బీజేపీలు తమ మద్దతును ఉపసంహరణ చేసుకొని ప్రభుత్వంను కూల్చిన చరిత్రను



దేశ ప్రజలు మరచి పో లేదన్నారు.అడుగడుగునా బీసీ ఉద్యమంను నీరుగార్చిన చరిత్ర ఆ రెండు పార్టీలకు ఉందన్నారు.ఇప్పుడైన బీసీ సమాజం మేల్కొని ఓటు చైతన్యం కావాలని తెలిపారు.ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత ఇవ్వాల్సిందే.42 శాతం రిజర్వేషన్ లు ఇవ్వాలని గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణకు శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ అసెంబ్లీ అధ్యక్షుడు బందారి రాజు, ఉపాధ్యక్షుడు ఆకేపోగు వెంకట్,అసెంబ్లీ కార్యదర్శి సోంపురం దేవన్న, కోశాధికారి ముత్యాలా ఆంజనేయులు,గద్వాల్ టౌన్ అధ్యక్షుడు దేవేందర్,రామకృష్ణ, వెంకటేష్ నాయక్, ఉల్లిగడ్డల గోవింద్,సురేష్ ఇతరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పై ఇరు పార్టీల పోటాపోటీ నిరసన కార్యక్రమం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్18:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పాత బస్టాండ్ లో వివిధ పార్టీలు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలోని బిసి రిజర్వేషన్ అమలుపరచాలని రాష్ట్ర బీసీ సంఘం జేఏసీ నేతలు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శనివారం రోజు 42% బీసీ రిజర్వేషన్ ఇవ్వాలనే నినాదంతో కాంగ్రెస్,బీజేపీ,బిఆర్ఎస్, సిపిఐ, సిపిఐఎంఎల్ (ప్రజాపంథా),సిపిఐఎంఎల్ (మాస్ లైన్) వంటి వివిధ పార్టీలు, బీసీ సంఘం జేఏసీ నాయకులు హోరాహోరీ నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఒక పార్టీ నాయకులు మరో పార్టీపై వ్యతిరేకంగా నినాదాలు చేసుకోవడంతో రసవత్తరంగా నిరసన కార్యక్రమం కొనసాగింది.పోలీసులు ఇరుపార్టీల నాయకులను సమయస్ఫూర్తితో శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టాలని సూచించారు. వివిధ పార్టీ నాయకులు శాంతియుతంగా ధర్నా కార్యక్రమం నిర్వహించి ముగించారు.వ్యాపారస్తులు కూడా స్వచ్ఛందంగా తెలంగాణ రాష్ట్ర బంద్ కు సహకరించారు.ఈ కార్యక్రమంలో ఇరువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**తెలంగాణ బంద్ ఇది ఎవరిపై పోరాటం...?**



బిరాష్ట్ర బంద్ ఎవరిపై పోరాటం చేస్తున్నట్లు...? అన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది 42% శాతం రిజర్వేషన్ల కోసం బిసి సంఘాలు బంద్ చేపట్టాయి.దానికి కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ బీజేపీ, సీపీఐ-సీపీఎం సహా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి.అన్ని పార్టీలు సపోర్ట్ చేస్తే మరి బంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతోంది.కేంద్ర ప్రభుత్వానికా..? రాష్ట్ర ప్రభుత్వానికా..? అసలు ఈ పోరాటం ఎవరిపై ఈ బంద్ ఎలా ఉందంటే అందరూ కోమటోల్లే మరి కోడి ఎక్కడ పాయె అన్నట్లుందని ప్రజలు గుసగుసలాడుతున్నారు.అందరూ బీసీ రిజర్వేషన్ కోసం పోరాడితే మరి ఇచ్చే వారెవరు..?

## బీసీ రిజర్వేషన్ పై పేటలో ఇరు పార్టీల నాయకుల నిరసన

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో అఖిలపక్షము మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బందుకు తెలుగుదేశం పార్టీ తరపున ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు రాముల యాదవ్ బందులో పాల్గొని టిడిపి తరపున మద్దతు తెలిపారు ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో నర్సిరెడ్డి చౌరస్తాలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కూర్చున్న తర్వాత బీసీలకు 33% రిజర్వేషన్ కల్పించి చట్టసభలకు పంపిన ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ బీసీలను ఎమ్మెల్యేలను ఎంపీలను మంత్రులను జిల్లా పరిషత్ చైర్మన్ ఎంపీపీ లను అవకాశం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు అదేవిధంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో



బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య గారిని ఎల్బీనగర్ నుంచి శాసనసభ్యునిగా టికెట్ ఇచ్చి బీసీ బీసీ ముఖ్యమంత్రిగా తెలంగాణకు ఆరు కృష్ణయ్య పేరును డిక్లేర్ చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు బీసీలకు 42 శాతం వెంటనే ప్రభుత్వము బిల్లు పెట్టి ఆమోదించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ టిడిపి పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్ కార్యదర్శి మదర్ హుస్సేన్ మరియు కాంగ్రెస్ టీఆర్ఎస్ సిపిఎం సిపిఐ బీసీ సంఘాలు ప్రజా సంఘాలు పాల్గొన్నారు

## ధన్వాడ లో తెలంగాణ రాష్ట్ర బందు కార్యక్రమం విజయవంతం



**ధన్వాడ అక్టోబర్ 18(ప్రజా జ్యోతి )** నారాయణ పేట్ జిల్లా ధన్వాడ మండలం లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే 42 శాతం బి సి రిజర్వేషన్ ను అమలు చేయాలనీ తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు బి సి సంఘాల నాయకులు పాల్గొన్నారు బి సి లకు కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అత్యధికంగా బీసీ జనాభానే ఉందన్నారు కావున బీసీలకు న్యాయం చేయాలన్నారు కాంగ్రెస్ మండల్ అధ్యక్షుడు నరహరి బీజేపీ సీనియర్ నాయకులు రాంచంద్రయ్య సుంకు ఉమేష్ కుమార్ బీజేపీ మండల అధ్యక్షుడు శివరాజ్ మకాం సురేందర్ గోవర్ధన్ గౌడ్ సి పి ఐ కార్యవర్గ సభ్యులు సి వెంకటేష్ మరాఠి రవి నడిమింటి నరసింహులు ఆంజనేయులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే కొత్త వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివి.23వ వర్ధంతి వేడుకలు.



**కొల్లాపూర్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి.**కొల్లాపూర్ నియోజక వర్గానికి మూడు మార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే కొత్త వెంకటేశ్వర రావు. వారి 23వ వర్ధంతి సందర్భంగా, శ్రీవాణివిద్యా నిలయంలో మాజీ ఎమ్మెల్యే కొత్త వెంకటేశ్వరరావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కొత్త వెంకటేశ్వరరావు అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి సేవలను నిరంతరం కొనియాడుతూ. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగాఅర్పించారు.సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇందిరాగాంధీ అభిమాన సంఘం అధ్యక్షులు రంగినేని జగదీశ్వరుడు మాట్లాడుతూ. మాజీ ఎమ్మెల్యే కొత్త వెంకటేశ్వరరావు కొల్లాపూర్ నియోజక వర్గానికి చేసిన అమూల్యమైన సేవలను వేనోట కొనియాడారు. సోమశిల కృష్ణానది నుండి పైపుల ద్వారా కొల్లాపూర్ పట్టణానికి నీరు తెప్పించి కొల్లాపూర్ పట్టణ ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత ఆయనకు దక్కిందని మాట్లాడారు. అలాగే చిన్నంబావి వీపనగండ్ల మండలాలలో ఎత్తిపోతల పథకాలను శంకుస్థాపనలు చేసి నీళ్లు అందించిన ఘనత ఆయనకే దక్కింది. రైతు సోదరులకు కష్టజీవులకు మేలు చేకూర్చిన గొప్ప ప్రజాసేవకుడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంజినేని జగదీశ్వరుడు మాట్లాడారు. నందమూరి తారక రామారావు ప్రభంజనాన్ని ఎదురు నిలిచి కాంగ్రెస్ పార్టీ ద్వారా విజయాలు సాధించి గొప్ప ప్రజా సేవకునిగా క్యాబినెట్ హోదా గల పబ్లిక్ అకౌంట్ చైర్మన్ గా పనిచేసి అందరి అభిమానాన్ని నిరాడంబరమైన జీవితం గడిపిన కొత్త వెంకటేశ్వరరావు అందరికీ చాలా ఆదర్శప్రాయుడు వారి సేవలను కొల్లాపూర్ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని రంగినేని జగదీశ్వర్ తమ నాయకుని గురించి కొనియాడారు, ఈ సందర్భంగా పేద మహిళలకు దుస్తులను పండ్లను అందజేయడం జరిగింది, కార్యక్రమంలో మెహదీ నవాజ్, జమీల్ అహ్మద్ ఖాన్ రజక స్వామి, న్యాయవాది మధుసూదన్, గోవింద్ గౌడ్, రాము యాదవ్, వెంకటస్వామి పాల్గొన్నారు,

# వైద్యులపై అపోహలు.. రోగుల అవగాహన అవసరం

**మహబూబ్ నగర్ అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్రంలోని వివేక్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ హాస్పిటల్లో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనపై వివిధ రకాల వార్తలు, అపోహలు చెలరేగుతున్నాయి. అయితే వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే, సంబంధిత వైద్యుడు వైద్య నైతిక విలువలను కచ్చితంగా పాటిస్తూ, రోగి ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే సూచనలు ఇచ్చినట్లు సమాచారం. ఒక వివాహిత యువతి తన భర్త కు హెపటైటిస్ బి స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోగా ప్రాథమిక రిపోర్ట్లో పాజిటివ్‌గా కనిపించింది. దాంతో ఆమెకు తాత్కాలికంగా భర్తతో శారీరక సంబంధాలు మానుకోవాలని, ఇది సాధారణ జాగ్రత్త చర్య మాత్రమేనని డాక్టర్ వివరించారు. అనంతరం రోగి మరో ల్యాబ్‌లో పరీక్ష చేయించుకోగా నెగటివ్ రిపోర్ట్ రావడంతో గందరగోళం నెలకొంది. వైద్య నిపుణులు చెబుతున్నట్లుగా ం హెపటైటిస్ బి వంటి వైరల్ వ్యాధుల్లో రక్తపరీక్షా ఫలితాలు కొన్ని సందర్భాల్లో తాత్కాలికంగా పాజిటివ్‌గా రావచ్చు. ల్యాబ్‌ల మధ్య ఉపయోగించే పద్ధతులు, రియజెంట్స్ తేడా వల్ల కూడా ఫలితాలు మారవచ్చు. అందుకే ఏ నిర్ధారణకైనా కన్ఫర్మేటరీ టెస్టులు చేయించుకోవడం తప్పనిసరి అని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.వివేక్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ హాస్పిటల్ వైద్యుడు వివేక్ రోగికి ఎటువంటి హాని



కలగకుండా జాగ్రత్త చర్యగా మాత్రమే సూచనలు ఇచ్చారని, తనవంతు వైద్య బాధ్యత నిర్వర్తించినట్లు హాస్పిటల్ వర్గాలు వెల్లడించాయి. ?వైద్యులపై నిరాధార ఆరోపణలు చేయడం సమాజానికి, ప్రజారోగ్య వ్యవస్థకు ముప్పు అని వైద్య సంఘాలు పేర్కొన్నాయి. అవగాహన, సమన్వయం, నమ్మకం ఇవే వైద్యుడు-రోగి సంబంధానికి మూలాధారం అని అవగాహన, సమన్వయం, నమ్మకం ఇవే వైద్యుడు-రోగి సంబంధానికి మూలాధారం. ల్యాబ్ ఫలితాల్లో తేడా సాధారణమే హెపటైటిస్ బీ వైరస్ పరీక్షల్లో పాజిటివ్, నెగటివ్ ఫలితాలు ల్యాబ్‌ల మధ్య మారటం అసాధారణం కాదని నిపుణులు చెబుతున్నారు. పరీక్షల్లో ఉపయోగించే రియజెంట్స్, టెస్ట్ కిట్స్ ఆధారంగా తాత్కాలికంగా తప్పుడు ఫలితాలు రావచ్చని, కన్ఫర్మేటరీ టెస్టులు తప్పనిసరి అని వైద్యులు స్పష్టం చేశారు.

# సిపిఆర్ శిక్షణ ను సద్వినియోగం చేసుకుని ప్రాణాలను కాపాడాలి



: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ... ప్రాణ రక్షణలో సిపిఆర్ ప్రాముఖ్యత పోలీస్ సిబ్బందికి అవగాహన.




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలతో ప్రత్యక్షంగా పనిచేస్తారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడానికి ప్రాథమిక సిపిఆర్ పద్ధతులు తెలుసుకోవడం ఎంతో అవసరం అని శిక్షణను సద్వినియం చేసుకొని మరింత సమర్థవంతంగా గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారు పోలీసులకు సూచించారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో లైఫ్ సేవర్ అసోసియేషన్ ఢిల్లీ వైద్య నిపుణులు డాక్టర్ రాకేష్ గారు సిపిఆర్ చేయు విధానంపై ప్రాక్టికల్ గా జిల్లా పోలీసులకు అవగాహన కల్పించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... సిపిఆర్ అనేది అత్యవసర సమయంలో హాస్పిటల్ కి వెళ్ళే లోపు హార్ట్ ప్రాబ్లమ్ ఉన్న, ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బందిగా ఉన్న వారికి సిపిఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సిపిఆర్ నేర్చుకోవడం పోలీసులకు చాలా ఉపయోగపడుతుందని, ఏప్పుడు ఎక్కడ ఏ విధంగా ఉపయోగపడుతుందో చెప్పలేము, నిత్యం పోలీస్ అధికారులు సిబ్బంది విధులు నిర్వర్తిస్తుంటారని ఎక్కడైనా ఆపద వస్తే వెంటనే వెళ్ళేది పోలీసులు తర్వాత (108) డాక్టర్లని కావున ప్రతి



ఒక్కరు సిపిఆర్ నేర్చుకుంటే తప్పకుండా ఒక ప్రాణాన్ని కాపాడిన వాలం అవుతమని సూచించారు. నారాయణపేట జిల్లాలో హార్ట్ ఎటాక్ తో ప్రాణాలు పోకుండా చూడాలని, కావున సిపిఆర్ ప్రతి ఒక్కరు నేర్చుకుని పక్కవారికి నేర్పించాలని సూచించారు. అనంతరం డాక్టర్ రాకేష్ గారు అనేది ఛాతీ కుదింపులతో కూడిన అత్యవసర ప్రక్రియ , ఇది తరచుగాకృత్రిమ వెంటిలేషన్‌తో కలిపి లేదా నోటి నుండి నోటిని మాన్యువల్‌గా చెక్కుచెదరకుండా మెదడు పనితీరును మాన్యువల్‌గా కాపాడే ప్రయత్నంలో ఆకస్మిక రక్త ప్రసరణ, శ్వాసను పునరుద్ధరించడానికి తదుపరి చర్యలు తీసుకోబడుతుందనీ అందరికీ చూపించారు. శిక్షణలో ఎవరైనా వ్యక్తి అపస్మారక స్థితిలో కింద పడిపోయినప్పుడు అతనికి చాలామంది ఉద్యోగులకు సిపిఆర్ ఎలా చేయాలో అనే దానిపై బొమ్మల ద్వారా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో జయ చంద్ర మోహన్, స్టాఫ్ విజయ్ కుమార్, నరసింహ, ఎస్సైలు నరేష్, పురుషోత్తం, శివ శంకర్ మద్దయ్య, శ్వేత, శిరీష జిల్లా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో రిలీజ్ సర్టిఫికెట్లను డెలివరీ చేసి.బాల కార్మికులకు విముక్తి కలగజేశారు.



**కొల్లాపూర్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.**ఒరిస్సా రాష్ట్రానికి చెందిన 11మంది బాల కార్మికులు విశాఖపట్నంకు చెందిన ముగ్గురు బాల కార్మికులకు విముక్తి కలిగించిన. కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, జాతీయ ఆదివాసి సాతడార్టీ కౌన్సిల్. సంస్థ తరఫున బాల కార్మికులకు విముక్తి కలిగించారు. ఉదయం 10 గంటల సమయానికి బాల కార్మికులను ఆర్డిఓ కార్యాలయానికి అప్పజెప్పిన. యన్. ఎ. ఎస్. సి. సంస్థ తదుపరి వారి ఆధ్వర్యంలో ఆర్డీవోకు అప్పజెప్పారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బాల కార్మికులు ముగ్గురు. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన బాల కార్మికులు 11మంది. అందరికీ వారి సొంత గ్రామాలకు వెళ్లడానికి కొల్లాపూర్ ఆర్డీవో రిలీజ్ పత్రాలను అందజేసి బాల కార్మికులకు వారి వారి సొంత గ్రామాలకు వెళ్లడానికి ఆర్డీవో కార్యాలయంలో రిలీజ్ సర్టిఫికెట్లతో బాల కార్మికులకు విముక్తి కలిగించారు.కార్యక్రమంలో. యన్. ఎ. ఎస్. సి. లీగల్ సలహాదారుడు. వలిగొండ విజయరాజు ఉన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

-ఎస్ ఇ నరసింహా రెడ్డి



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 18ప్రజా జ్యోతి** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పట్టణాలలో మండల కేంద్రాలలో "ప్రజాబాట" ను నిర్వహితున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ ఇ నరసింహా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మండల ఏఈ లు,ఏడి లు,డిఈ లు ప్రజాబాట కార్యక్రమం లో వినియోగదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన వినియోగదారుల నుండి సమస్యలు,ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించి,పలు సంరక్షణ, మరమ్మత్తు పనులు తక్షణమే చేపట్టారు.ఈ ప్రజా బాట ప్రతి వారం 3 రోజుల పాటు మంగళవారం,గురువారం, శనివారం నిర్వహిస్తామన వినియోగదారులు విద్యుత్ సేవలపై సూచనలు ఇవ్వాలని ఎస్.ఈ నరసింహారెడ్డి తెలిపారు.

# నిరభ్యంతరంగా అభిప్రాయాలు తెలుపండి

- : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం పార్టీ నాయకుల, కార్యకర్తల అభిప్రాయాల సేకరణ
- ప్రజాస్వామ్య బద్ధంగా ఎవరి ఉద్దేశాలు వాళ్ళు చెప్పొచ్చు
- ముఖ్యమంత్రి ఉద్దేశాన్ని సైతం తీసుకున్నాం : ఎఐసిసి పరిశీలకుడు ఎం.నారాయణ స్వామి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పార్టీ ఉంటేనే మనం ఉంటామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. డిసిసి ఎన్నికల ప్రక్రియలో భాగంగా స్థానిక డిసిసి కార్యాలయం లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిసిసి అధ్యక్షుడు ఎంపిక ప్రక్రియలో భాగంగా మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని మహబూబ్ నగర్ గ్రామీణ మండలం, మహబూబ్ నగర్ అర్బన్ మరియు హన్వాడ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించేందుకు శనివారం డిసిసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుల నియామక ప్రక్రియ చేపట్టిందని అన్నారు. ఎఐసిసి ఆదేశానుసారం అబ్జర్వర్స్ మన జిల్లాకు వచ్చారని, స్థానిక నాయకుల సూచనలు, సలహాలను తీసుకుని ఈ నెల 21 వ తేదిన ప్రతి జిల్లా నుంచి 6గురు సభ్యులను ఎంపిక చేసి ఎఐసిసికి అందజేస్తారని ఆయన చెప్పారు. పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు, అలాగే జిల్లా పరిషత్ ఎన్నికలు, మండల పరిషత్ ఎన్నికలు ముందున్నాయని వీటిని దృష్టిలో ఉంచుకుని పార్టీని ఎవరు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళగలరో, ఎవరు డిసిసి అధ్యక్షుడిగా ఉంటే పార్టీ పటిష్టంగా ఉంటుందో మనం గ్రహించుకుని వారి పేరును ఎఐసిసి పంపించిన అబ్జర్వర్స్ కు తెలియజేయాలని ఆయన చెప్పారు. పార్టీ బలంగా నిలబడగలిగితేనే మనం నిలబడగలం అనే సత్యాన్ని గ్రహించి, ప్రజాస్వామ్య బద్ధంగా ఎవరి ఉద్దేశాలు వాళ్ళు అబ్జర్వర్స్ కు చెప్పవచ్చు అని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎఐసిసి పరిశీలకుడు ఎమ్మెల్సీ ఎం. నారాయణ స్వామి మాట్లాడుతూ నారాయణ పేట డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం స్వయంగా ముఖ్యమంత్రి ని ఫోన్ ద్వారా సంప్రదించి




అభిప్రాయం తీసుకున్నామని చెప్పారు. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కూడా తన అభిప్రాయాన్ని స్వయంగా వచ్చి తెలియజేశారని ఆయన చెప్పారు. ఎవ్వరూ ఎలాంటి అపోహలకు పోకుండా మీమీ ఉద్దేశాలను తెలియజేయాలని ఆయన చెప్పారు. ఎఐసిసి నుంచి వచ్చిన అబ్జర్వర్స్ డిసిసి కార్యాలయం లో ముందుగా మహబూబ్ నగర్ అర్బన్ మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుని తద్వారా వివి కన్వెన్షన్ హాల్ లో మహబూబ్ నగర్ గ్రామీణ మండలం, హన్వాడ మండలానికి చెందిన నాయకులు కార్యకర్తల అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ నెల 21 తేది నాడు ఎఐసిసికి 6 గురు సభ్యుల పేర్లను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి అబ్జర్వర్ ఉజ్మ షాకీర్, మెట్ట సాయి కుమార్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, మన్నె జీవన్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్ , హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , నాయకులు ఫయాజ్, అజ్మత్ అలి యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రశ్నించండి

కాంగ్రెస్ నాయకుల ధ్వజం



**నర్వ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ బీసీ సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త బంధువులు భాగంగా శనివారం నార్వ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో బీసీ బందు విజయవంతం అయింది ఈ సందర్భంగా నల్గొండ అంబేద్కర్ చౌరస్తాలో బీసీ కుల సంఘాల ఎస్ ఎస్ టి బి సి మైనార్టీ నాయకులు. పాల్గొని నాలుగు గంటలపాటు బైఠాయించి తక్షణమే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లను అమలుపరచడంలో కుట్రపూరిత రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్ నాయకులు అన్నారు, తక్షణమే బీసీ రిజర్వేషన్లను అమలుపరచాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం గా 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు పరిచేందుకు కేంద్రంతో ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు . రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తదని బీసీలను అనగదొక్కలని దృష్టితో కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లకు పార్లమెంటులో ఆమోదం తెలపడం లేదని పలువురు మాట్లాడుతూ అన్నారు. గత 79 ఏండ్ల పాలనలో అగ్రవర్ణాలపై చేయగానే ఇప్పటివరకు బీసీలు ఎలాంటి రాజకీయ పదవుల్లో రాణించే లేదని తక్షణమే కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలిపి చట్టబద్ధత కల్పించాలని అన్నారు, ఉద్యమాన్ని ఉధృతం చేసే పరిస్థితి తేవద్దని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు, బీజీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో అవకాశాలు దక్కుతాయనే ఉద్దేశంతోనే 42% రిజర్వేషన్ అమలుపరిచేందుకు సుముఖత చూపడం సమంజసం కాదని అన్నారు, ఈ బంధు కార్యక్రమంలో బీసీ కుల సంఘ నాయకులు సుధీర్, గడ్డం నరసింహులు, రజక సంఘం అధ్యక్షులు జగన్నాథం, జేపిని జిల్లా నాయకులు రాంపూర్ నాగరాజు, కలవాల్ ఆంజనేయులు, నరసింహ అయ్యప్ప, బిసం చెన్నయ్య సాగర్, ఎల్ మహేష్, శేఖర్ యాదవ్, డాక్టర్ గుడిసె వెంకటయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేశ్వరరావు, శరణప్ప, గొల్ల ఐలన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు,

# బీసీ బందులో ఏఏ పార్టీలు పాల్గొనాలి

బీసీ రిజర్వేషన్ కోసం ఏ పార్టీ ఎక్కడ కొట్లాడాలి

ఉన్న అన్ని పార్టీలు బీసీ బంద్ లో పాల్గొంటే మరి యుద్ధం ఎవరి మీద

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 18:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ 42%రిజర్వేషన్ విషయంలో ఏ పార్టీలు ఎక్కడ ధర్నాలు చేయాలి ఏ పార్టీలు ఏ పార్టీ మీద యుద్ధం చేయాలి అసలు ఏ పార్టీ మీద యుద్ధం చేయవలసి ఉంది అనేది అర్థం కాకుండా ఉంది. ఇక్కడ అర్థం కావలసిన విషయమేమిటంటే 42% శాతం బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 42 శాతం రిజర్వేషన్ బీసీలకు కల్పిస్తామని తెలపడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం తీయకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కల్పిస్తామని తెలపడం జరిగింది.బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుంది అన్న మాట వాస్తవం.అయితే ఈ బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటున్న సమయంలో బిజెపి ప్రభుత్వం మీద ఏ పార్టీ యుద్ధం చేయవలసి ఉంది అంటే తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో ఆ పార్టీ ఢిల్లీకి పోయి యుద్ధం చేయవలసి ఉంది.అక్కడ చేయకుండగా తన స్వరాష్ట్రంలోనే బందుకు పిలుపునిస్తే అది ఎవరికి ప్రయోగం అంటే ఎవరికి ప్రయోగం లేదు అని అర్థమవుతుంది ఇక్కడ ప్రధానంగా సిపిఐ పార్టీ, సిపిఎం పార్టీ,పిడిఎస్ యు పార్టీ,బీఆర్ఎస్ పార్టీ, బీఎస్పీ పార్టీ ఇతర ప్రజాసంఘ నాయకులు బందులో పాల్గొన్నారు అంటే దానికి అర్థం ఉంది. తరతరాలుగా బీసీలను ఆగం చేస్తున్నారు. చేస్తూనే ఉన్నారు.9వ షెడ్యూల్ లో పెట్టాల్సింది బీజేపీ కదా మరి బీజేపీ కూడా బీసీ బంద్ లో పాల్గొంటే ఎవరి మీద యూదం చేయాలి. స్పష్టత లేని బంద్ అని ప్రజలు అనుకుంటున్నారు.

# మైనారిటీ హాస్టల్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.శ్రీనివాస్





**గద్వాల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని మైనారిటీ పాఠశాల, కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.శ్రీనివాస్.పాఠశాల మరియు కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ,లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.బాల్యవివాహాల చట్టాల గురించి లైంగిక వేధింపులు,పోక్సో చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.మెనూ ప్రకారం భోజన పథకం ఆహార నాణ్యతను పరిశీలించారు.విద్యార్థుల సదుపాయాలను పరిశీలించారు.ఏదైనా సమస్యలు జిల్లా న్యాయాధికార సంస్థ 15100 మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి.రాజేందర్ బి .శ్రీనివాసులు, లక్ష్మణస్వామి చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి జయన్న,పద్మ పాల్గొన్నారు.

# రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ బిజెపి పార్టీల డ్రామాలు ఆడుతుంది:

సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేకర్ యాదవ్..

-బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ల సాధనకై తలపెట్టిన బంద్‌లో భాగంగా కొప్పునూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను వ్యాపార సంస్థలను బంద్ చేయించడం జరిగింది



**చిన్నంబావి, మండలం అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)**బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ల సాధనకై తలపెట్టిన బంద్‌లో భాగంగా కొప్పునూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను వ్యాపార సంస్థలను బంద్ చేయించడం జరిగిందన్నారు, చిన్నంబావి మండల కేంద్రంలోని బీసీ రిజర్వేషన్ బందులో భాగంగా బీసీ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేకర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్, బిజెపి పార్టీల నైజం అని అన్నారు. కామారెడ్డి బహిరంగ సభలో 2023 ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచింది. ఈ హామీలను 9వ నెంబర్ జీవో కింద అమలు చేస్తున్నామని ప్రజలను మభ్యపెడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి ఈ జీవో అమలు కాదని తెలిసి కూడా ప్రజలను గందరగోళానికి గురి చేసి బీసీల ఓట్లు దండుకోవడం కోసమే ఇదంతా డ్రామాలు అడుతున్నారు అని బీసీ నాయకుడు దేగ శేఖర్ యాదవ్ అన్నారు. అదే విధంగా బిజెపి పార్టీ గతంలో బి పి మండల్ యాదవ్ బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని 1990 సంవత్సరంలో ప్రభుత్వం మీద వత్తిడి తేవడంతో ఈ బీసీ ఉద్యమాన్ని అనగ తొక్కడం కోసం లాల్ కృష్ణ అద్వానీ రథయాత్ర చేపట్టి బీసీ ఉద్యమాన్ని నీరు గార్చే ప్రయత్నం గతంలో చేస్తే ఇప్పుడున్న బిజెపి నాయకులు ఒక వైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలంగాణలో అమలు చేస్తే ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ ఉద్యమం ఉదృతం అవుతుందని మిగతా రాష్ట్రాలు కూడా అడుగుతాయని ఇక్కడే అణగదొక్కుతే మిగతావారు కూడా ఎవరు అడగరు అనే ధోరణిలో బిజెపి పార్టీ ఉంది అని అన్నారు. ఈ రెండు పార్టీలు కూడా బీసీ ద్రోహులు అనడానికి ఇది ఒక నిదర్శనం కొప్పునూరు గ్రామంలో 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని బందులో భాగంగా గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలను బందు చేయించడం జరిగింది. ఈ బందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, విజయ్ కుమార్, టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అస్నోదిన్ మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు






**కల్వకుర్తి, అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి) :** బీసీలకు విద్యా ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో ఆర్టీసీ డిపో ముందు బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అఖిలపక్ష ఆధ్వర్యంలో సామాజిక ప్రజా సంఘాలు నిర్వహించిన బందులో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తో కలిసి బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పర్యటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. మాట్లాడుతూ జాతీయస్థాయిలో కులగణన చేపట్టి రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్రలో స్పష్టంగా తెలియజేశారని, ఆ లక్ష్య సాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్రం బీసీ కమిషన్ ద్వారా సర్వే చేసి 42 శాతం రిజర్వేషన్లకు చట్టసభల్లో తీర్మానించి గవర్నర్ ఆమోదానికి పంపించిందన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలని జూపల్లి కృష్ణారావు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్ర బంద్ కు అన్ని పార్టీలు తమ మద్దతు తెలిపినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటగా రాష్ట్రంలో కులగణన చేయించి ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల సర్వే చేయించి లెక్కలు తీసి చట్టపరంగా బీసీ కమిషన్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చట్టసభల్లో తీర్మానించి గెట్ నోటిఫికేషన్ ఇచ్చి గవర్నర్ ఆమోదానికి పంపించడం జరిగిందని గుర్తు చేశారు. గవర్నర్ రాష్ట్రపతి ఆమోదం కోసం పంపితే అవి అలాగే పెండింగ్లో ఉండడం బాధాకరమన్నారు. అదే క్రమంలో కోర్టులు కూడా వీటిపై స్టేలు విధిస్తున్నాయని, అవసరమైనప్పుడు చట్ట సవరణలు కూడా జరగాలన్నారు. అది పెద్ద విషయం కాదని పెద్ద ఖర్చుతో రోజుల తరబడి వెచ్చించే సమయం కూడా పట్టదన్నారు. దేశంలో అధికార బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్లపై సవతి తల్లి ప్రేమను వలకబోస్తూ అడుగడుగునా అడ్డు తగులుతుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెనక్కి తగ్గేదే లేదని దానికి అనుగుణంగానే జాతీయస్థాయిలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై వస్తున్న న్యాయపరమైన చిక్కులను కూడా తొలగించడానికి హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పోరాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎడ్మ సత్యం, రాచోటి శ్రీశైలం, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు మేకల రాజేందర్, జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్, అఖిలపక్ష నాయకులు కృష్ణ గౌడ్, గోపాల్, అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదర్శ కాలనీలో బత్తుల బాలస్వామి ఇంటి పక్కన చెట్టు పైన పిడుగు.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తుండగా ఒక్కసారిగా బత్తుల బాలస్వామి ఇంటి పక్కన ఒక చెట్టు ఉన్నది ఆ చెట్టు పైన పిడుగు పడడంతో ఇల్లు కూడా పాక్షికంగా దెబ్బతిన్నది. కాగా ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు కానీ ఆ పిడుగు పడటంతో కుటుంబ సభ్యులు గ్రామస్తుల భయాందోళనలకు గురయ్యారు. అదేవిధంగా పిడుగు పడిన ప్రదేశంలో కరెంటు వైర్లు డిసి వైర్లు పూర్తిగా కాలిపోయాయి. అదేవిధంగా గ్రామంలోని టీవీలు ఫ్యాన్లు ఇన్వెటర్లు పూర్తిగా కాలిపోయావని గ్రామంలోని ప్రజలు వాపోయారు.

## బంద్ ప్రశాంతం

-నిలిచిపోయిన ఆర్టీసీ సేవలు

-ఇబ్బందులు పడ్డ ప్రయాణీకులు

-డిపోలవద్ద బస్సులను అడ్డుకున్న నేతలు

-జిల్లా కేంద్రంలో ధర్నా చేపట్టిన మంత్రి జూపల్లి



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 18ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోరుతూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా బిసి సంఘాలు నిర్వహించిన బంద్ ప్రశాతంగా ముగిసింది. ఇట్టి బందులు అన్ని కులసంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు నాయకులు బందులోపాల్గొన్నారు.జిల్లా కేంద్రంలోని వాకింగ్ వండర్ టీం సభ్యులు బైక్.ర్యాలీ నిర్వహించి బందుకు సంఘీభావం తెలిపారు.సిపిఐ శ్రేణులు పెద్దఎత్తున బందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ బీసీ బిల్లు నిజమైన శత్రువులు ఎవరో ఇప్పటికైనా బీసీ సమాజం గుర్తించాలని మతోన్మాద రాజకీయ పార్టీల చేతుల్లో కీలుబొమ్మలుగా బీసీ నేతలు ఇగపై కొనసాగకూడదని తమ హక్కుల సాధన కోసం విరోచితంగా పోరాటాలు నిర్వహించాలని అన్నారు.బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమం మరో తెలంగాణ ఉద్యమం లాగా రూపాంతరం చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల ఐక్య కార్యాచరణ కార్యక్రమాల ద్వారా మరింత ఉధృతమైన పోరాటాలకు సంసిద్ధం కావాలన్నారు.అసెంబ్లీలో బిల్ల ప్రవేశపెట్టినప్పుడు మద్దతు పలికిన బిజెపి నాయకులు ఢిల్లీలో ఎందుకు వ్యతిరేకిస్తున్నారో రాష్ట్ర బిజెపి మంత్రుల కిషన్ రెడ్డి,బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమండ్ చేశారు.ఇంకా ఎన్నాళ్లు బీసీల కండ్లకు గంతలు కట్టి స్వతంత్ర ఫలాలను ఉన్నత వర్గాల వారు అనుభవిస్తారని అన్నారు.బంద్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబెద్కర్ కూడలిలో మంత్రి జూపల్లి కృష్ణా రావు కాంగ్రెస్ నాయకుల తో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో జనాభాప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయస్తాయిలో కులగణన చేపట్టి రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్రలో స్పష్టంగా తెలియజేశారని ఆ లక్ష్యసాధనలో భాగంగానే తెలంగాణ రాష్ట్రం బీసీ కమిషన్ ద్వారా సర్వే చేసి 42 శాతం రిజర్వేషన్లను చట్టసభల్లో తీర్మానించి గవర్నర్ ఆమోదానికి పంపించిందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్ర బందుకు అన్ని పార్టీలు మద్దతు తెలిపినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.